చల్లపల్లి ఎస్టేట్

# రైతాంగ పోరాటం

కాపూరి కుటుంబరావు



చల్లపల్లి ఎస్టేట్

# రైతాంగ పోరాటం

కావూరి కుటుంబరావు

**కావ్య పబ్లికేషన్స్**

హైదరాబాద్

Challapalli Estate
**RYTĀANGA PORĀATAM**
by
Kavuri Kutumba Rao

© Authors

First Edition - September 2004
Copies : 1000

Price : **Rs. 40/-**

*Publishers :*
**Kavya Publications**
Plot No. 126, Kavuri Hills
Jubilee Hills, Hyderabad - 500 033
Phone : 23113877

*For Copies :*
**Visalandhra Publishing House**
Vignan Bhavan,
Bank Street, Hyderabad - 500 003,
and its all branches.

*Printed at:*
**Sai Likhita Printers**
# 6-2-959, Dakshinbharat Hindi Prachar Sabha Complex,
Khairatabad, Hyderabad - 500 004,
Phone : 040 - 23325979, 23395979.

# అంకితం

*చల్లపల్లి ఎస్టేట్ వ్యతిరేక పోరాటంలో పాల్గొని పోలీసు తుపాకీ గుండ్లకు గురై ప్రాణాలర్పించిన శ్రీమతి వియ్యమ్మ, శ్రీయుతులు చల్లపల్లి నారాయణరావు, చలసాని జగన్నాధరావు, మరి ముప్పయిమంది అమరవీరులకు జోహారులర్పిస్తూ యీ చరిత్రను అంకితమిస్తున్నాను.*

- కావూరి కుటుంబరావు

# ముందుమాట

**చల్లపల్లి ఎస్టేటు రైతుల పోరాటం ఎలా వచ్చింది?**

మా స్వగ్రామము దివి తాలూకా మోపిదేవి శివారు రావి వారి పాలెం గ్రామము. మాది రైతు కుటుంబము, ఈ ప్రాంతాన్ని చల్లపల్లి జమీందారీ ఏరియా అనేవారు. పూర్వం రైతులు విద్యా విహీనులగుట వల్ల, మెట్ట పైరులు పండీ పండక జమీందారుకు శిస్తులు కట్టలేక చాలా బాధలు పడేవారు. ఈ దేశంలో బ్రిటిషు రాజుల ప్రభుత్వం ఒకటి ఉన్నదని ఈ రైతులకు తెలిసేది కాదు. చల్లపల్లి జమిందారునే 'రాజు' అనుకొనేవారు.

చల్లపల్లి జమీందారు పెట్టే బాధలను నా చిన్నతనంలో మా కుటుంబానికి జరిగిన ఒక అన్యాయ సంఘటనను ఉదహరిస్తాను. మాకు ప్రక్క గ్రామమైన 'పెదప్రోలు'లో రెండు ఎకరాల మెట్ట భూమి ఉన్నది. దీనికి జమీందారుకు శిస్తు చెల్లించేవారు. ఆ రోజుల్లో గ్రామ కరణాలే జమీందారు శిస్తు వసూలు చేసే 'సముద్దారు'లుగా ఉండేవారు. మా పెద్దలు చదువుకొన్నవారు, ఈ పెదప్రోలు గ్రామ కరణం రైతులను పెట్టే బాధలను ఎదుర్కొనేవారు. దానికేమో కక్ష కట్టిన కరణం, ఆ గ్రామంలోని మా భూమికి ఒక అణా (రూపాయికీ 16 అణాలు) బాకీ ఉన్నదని కోర్టులో జమీందారు తరఫున దావా వేసి ఆ కోర్టు నోటీసులు మా నాయనకు రాకుండా చేశారు. ఇది తెలియని మా నాయన శివరామయ్యగారు కోర్టుకు వెళ్లలేదు. దానిపై జడ్జి శిస్తు బాకీ క్రింద మా రెండు ఎకరాలు జమీందారుకు చెందుతుందని తీర్పు చెప్పారు. తరువాత ఈ విషయం తెలిసికొన్న మా నాయన ఈ కేసుపై, పై కోర్టుకు అప్పీలు చేశాడు. విచారణలో జడ్జికి మా నాయన అంతకుముందే కట్టిన శిస్తు రశీదు చూపాడు. రశీదులో 'ఝూడాగా' (పూర్తిగా) శిస్తు కట్టినట్లు కరణం వ్రాసిన రశీదు చూచిన జడ్జి కరణాన్ని అడుగగా, అతని భూమి కొంచెం పెరిగిందని, అందుకు ఒక అణా పెంచానన్నాడు. దానిపై జడ్జి మీ గ్రామంలో భూమి ఎన్నాళ్ళకొకసారి పెరుగుందని అడుగగా, అలా పెరగదని, ప్రక్క రైతు చేలో ఈ రైతు కొంత ఆక్రమించుకొన్నాడని చెప్పాడు. దానిపై జడ్జి ప్రక్క రైతుకు అణా తగ్గించావా? అని అడుగగా కరణం మాట్లాడలేదు. దానిపై జడ్జి 50 రూపాయలు జమీందారుకు జరిమానా వేశాడు. ఇదే జమిందారుకు మొదటిసారిగా జరిమానా వేయడం.

మా పెద్దలందరూ 1920 నుండి కాంగ్రెసు వాదులు. చదువుకున్నవారు. మా పెద్ద తండ్రి శ్రీ కావూరి కోదండ రామయ్యగారు 1923లో జమీందారీ అభ్యర్థులను ఓడించి కృష్ణాజిల్లా బోర్డు ఉపాధ్యక్షుడుగాను, తరువాత Educational Council అధ్యక్షుడుగాను ఉన్నారు. వీరితోపాటు కాంగ్రెసు వాదులుగా ఉన్న ఈ తాలూకా వారు శ్రీయుతులు గొట్టిపాటి బ్రహ్మయ్య, గొర్రెపాటి వెంకట సుబ్బయ్య (కిసాన్), కొడాలి ఆంజనేయులు,

కామినేని వెంకటప్పయ్య వంటి వారు జమీందారీ వ్యతిరేకులుగా ఉండేవారు. వారు జమిందారీ వ్యతిరేక సభలు, తీర్మానాలు మాత్రము చేస్తుండేవారు. చల్లపల్లిలో జమీందారు కాంగ్రెసు వారిని ఆఫీసు కూడా పెట్టనీయలేదు.

ఆ తరువాత వచ్చిన మాతరం కమ్యూనిస్టు యువకులైన శ్రీయుతులు చండ్ర రాజేశ్వరరావు, చలసాని వాసుదేవరావు, చల్లపల్లి నారాయణరావు, చలసాని జగన్నాధరావుల నాయకత్వాన జమిందారు వ్యతిరేక పోరాటాలు చేపట్టారు. దాదాపు 40 సంవత్సరాల ఈ పోరాట ఫలితంగా జమీందారీ రద్దు జరిగి అతని ఆక్రమణలోనున్న భూమిని 11,000 మంది రైతు కూలీలకు భూ పంపకాలు జరిగాయి. ఈ ఎస్టేట్‌లో జరిగిన ఈ పోరాటంలో పాల్గొన్న 35 మంది రైతు బిడ్డలు పోలీసు తుపాకీ గుళ్లకు, జమీందారీ రౌడీల చిత్రవధలకు గురి అయ్యి ప్రాణాలు అర్పించారు.

ఈ పోరాట కాలంలో బ్రిటిష్ ప్రభుత్వ అనుకూలుడై, జస్టిస్ పార్టీ నాయకుడుగా ఉన్న చల్లపల్లి జమీందారుకు కమ్యూనిస్టు వ్యతిరేకతతో, కాంగ్రెస్ నాయకులు అతనికి కాంగ్రెస్ ముసుగు వేసి రాత్రింబవళ్లు కష్టపడి అతనిని ఎం.ఎల్.ఏ.గా చేసి, అనంతరం రాష్ట్ర మంత్రిగాను, రాజకీయాలు తెలియని అతని కొడుకును ఎం.పి.గాను కూడా చేశారు. ఈ అవకాశం వినియోగించుకొన్న జమీందారు భూసంస్కరణలు తనకు వర్తించకుండా చేయడానికి, పేదలకు భూములు దక్కకుండా చేయడానికి చాలా కృషి చేశాడు. ఫలితంగా స్వాతంత్ర్య ఉద్యమంలో త్యాగమూర్తులయిన కాంగ్రెసు నాయకులు నామ రూపాలు లేకుండా పోవడం చాలా విచారపడదగిన విషయం.

25 సం॥ క్రితం పెద్దలు – నా మిత్రులయిన సుప్రసిద్ధ జర్నలిస్టు, రచయిత అయిన కళాప్రపూర్ణ డాక్టర్ కీ॥శే॥ రావూరు వెంకట సత్యనారాయణరావుగారు, హైకోర్టు జడ్జిగా రిటైరైన కీ॥శే॥ శ్రీ వల్లూరి పార్థసారథిగారు ఈ విషయాలన్నీ విని నీవు వాటిని పుస్తక రూపంలో తెమ్మని కోరారు. ఈ పుస్తకం వ్రాసి యింత కాలమైనా నేను అచ్చు వేయించలేదు. ఇందులోని చాల విషయాలు 'రైతులోకం' 'విశాలాంధ్ర', 'ప్రజాశక్తి' వంటి పత్రికలలో వ్యాసాలుగా వచ్చాయి.

ఇటీవల నా మిత్రులైన 'తెలుగు విద్యార్థి' పత్రిక సంపాదకుడు శ్రీ కొల్లూరి కోటేశ్వరరావు, తెలుగు యూనివర్శిటీ పి.ఆర్.ఓ. శ్రీ జె. చెన్నయ్యలు, ఇంతటి చరిత్ర ఉన్న యీ పోరాటం పుస్తకంగా రావడం మంచిదని సూచించారు. ఈ పుస్తకం వ్రాయించిన పెద్దలకు, అచ్చు వేయించడానికి ప్రోత్సహించిన మిత్రులకు నా కృతజ్ఞతలు. ఇందులో ఏమైనా తప్పులు ఉంటేగాని, మరి కొంత విషయం వ్రాయవలసి ఉంటేగాని నాకు తెలియపరచిన వారికి కృతజ్ఞతలు తెలుపుకొంటాను.

**– కావూరి కుటుంబరావు**

## చల్లపల్లి ఎస్టేటు ఏరియాలోని ప్రసిద్ధిచెందిన గ్రామాలు

దివి తాలూకా భౌగోళికంగా, కృష్ణానదికి కుడివైపున దివిసీమగాను, ఎడమవైపున దేవరకోట సీమగాను విభజించబడి ఉంది. వందల మైళ్ల దూరం ప్రవహించి, భీమ, తుంగభద్ర, మూసీ మొదలైన ఉపనదులను కలుపుకొని, నాగార్జునసాగర్, శ్రీశైలం, కృష్ణా బేరేజి వంటి ఆనకట్టల ద్వారా లక్షలాది ఎకరాల భూమిని సస్యశ్యామలం చేసి, చారిత్రాత్మకమైన ఆలంపురం, నాగార్జునకొండ, శ్రీశైలం, అమరావతి, విజయవాడ, శ్రీకాకుళం వంటి పుణ్యక్షేత్రాలను కలుపుతూ ప్రవహించిన కృష్ణానది ఈ తాలూకాలోనే రెండు పాయలుగా చీలి ఏటిమొగవద్ద, హంసలదీవి వద్ద బంగాళా ఖాతంలో కలుస్తుంది. రెండువైపులా కృష్ణానది పాయలు, మూడవ వైపున సముద్రం ఉండడంవల్ల ఈ ప్రాంతానికి దివిసీమగా పేరువచ్చింది.

ఈ తాలూకాలో చరిత్ర ప్రసిద్ధాలైన ఘంటసాల, శ్రీకాకుళం, కూచిపూడి మొవ్వ, మోపిదేవి, హంసలదీవి, అవనిగడ్డ, గణపేశ్వరము, పెదకళ్లేపల్లి మొ॥ గ్రామాలున్నాయి.

### ఘంటసాల



శ్రీరమ్య విమల బౌద్ధారామట సీమయై వెలసిన సుమశాల ఘంటశాల

ప్రాచీన కాలంలో బౌద్ధమతం వ్యాప్తిచెందిన రోజుల్లో బుద్ధ భగవానుని అశ్వం పేరున "కంటకశైల" అనే ఈ గ్రామం నిర్మించ బడినట్లు చరిత్రకారులు చెపుతున్నారు. ఇప్పటికీ అనేక శిధిలాలైన స్థూపాలు, బౌద్ధశిల్పాలు ఇచట ఉన్నాయి. నేడు ధర్మ ఘోటకమని పిలవబడే పచ్చిక బయలు నాడు బౌద్ధుల ఉద్యానవనమని పురాతత్వశాఖ రికార్డులు తెలుపుతున్నాయి. ఈజిప్టు ఖగోళ శాస్త్రజ్ఞుడు "తేలమీ" ఈ కంటకశైలం కృష్ణానది ముఖద్వారానగల ఓడరేవనీ, వాణిజ్యకేంద్రమని రాశాడు. ఇతడు క్రీ.శ. 2వ శతాబ్ది వాడు. ఇచటినుండి రోమ్, మొదలైన దేశాలకు వాణిజ్యం జరిగేది. నేటికీ ఈ గ్రామంలోని పాటిదిబ్బని తవ్వినపుడు ఒకవైపున రోమన్ చక్రవర్తి, రెండవవైపు సముద్రదేవుడు ఉన్న రోమన్ నాణాలు దొరకడం దీనిని రుజువు చేస్తున్నది. ఇది ఈనాటి బందరురేవు కంటే పురాతనమైనదని అంటారు. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు కీ.శే. శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, శ్రీయుతులు గొర్రెపాటి వెంకట సుబ్బయ్య (కిసాన్), గొర్రెపాటి వెంకట సుబ్బయ్య (పండిత) గారలు ఘంటసాల వాస్తవ్యులే.

పూర్వం బౌద్ధ బిక్షువులు, హిందూమత ప్రచారకులు కూడా తమ మతవ్యాప్తికి జావా, సుమిత్రా, బోర్నియో మొదలైన దేశాలకు ఈ ఓడరేవు నుండే వెళ్ళేవారు. ఈ ప్రాంతాన గల ఆంధ్ర పట్టణాల పేర్లు ఇప్పటికీ శాలివాహన శకం చెల్లుబడి కావడం దీనికి నిదర్శనంగా తీసికొనవచ్చు. ఈ విషయం సుప్రసిద్ధ ఫ్రెంచ్ చరిత్రకారుడు"దూబ్రియల్" తన దక్కన్ పూర్వ చరిత్రలో రాసాడు.

నాగార్జునకొండ, అమరావతి మొదలైన చోట్ల దొరికిన శాసనాలలో కంటకశైల ప్రశంస ఉంది. చాళుక్యరాజుల కాలంలో ఇది ఘంటసాలగా నామాంతరం చెందింది.

9వ శతాబ్దికి పూర్వమే "జలధీశ్వరాలయం" అను దేవాలయం ఈ గ్రామంలో నిర్మించబడింది. ఇక్కడ వున్న ఒక శాసనాన్ని బట్టి విష్ణువర్ధన మహారాజు రెండువేల మంది బ్రాహ్మణులకు గృహదానం చేసినట్లు తెలుస్తుంది. అంత ప్రాచీన కాలంలోనే ప్లాను ప్రకారం, విశాలమైన వీధులతో కట్టబడిన గ్రామమిది. 13 వ శతాబ్దం తరువాత నదీముఖద్వారం మారడం వల్ల ఓడరేవుగా దీని ప్రాముఖ్యం తగ్గింది.

## శ్రీకాకుళము


శ్రీకాకుళేశ్వర స్వామి దేవాలయం, శ్రీకాకుళం.

ఈ క్షేత్రము కృష్ణానదీ తీరానగల బహు పురాతన పుణ్యక్షేత్రాలలో ఒకటి. శ్రీకాకుళాన్ని గురించి, శ్రీకాకుళ స్వామిని గురించి శ్రీ బ్రహ్మపురాణ ఉత్తర ఖండంలో విపులంగా చెప్పబడింది. ఈ శ్రీకాకుళమే ఆంధ్ర సామ్రాజ్యానికి మొట్టమొదటి రాజధాని. శ్రీకాకుళశ్వేరానికి, ఆంధ్ర విష్ణువు ఆంధ్రవల్లభుడు, ఆంధ్రనాయకుడు, తెనుగు వల్లభుడు, సిరికాకొలనని నాధుడు అను వివిధ నామాలు ఉన్నాయి. ఆంధ్రనాయకుడు, తెనుగు వల్లభుడు అను పేర్ల వల్ల ఈ దేవుడు మౌర్య వంశానంతరం ఆంధ్ర సామ్రాజ్యాన్ని పాలించిన శాతవాహన వంశానికి చెందిన ఒక చక్రవర్తి పేర వెలసిన దైవమై ఉండవచ్చునని భావిస్తున్నారు. 18వ శతాబ్దిలో ఉన్న ఈ తాలూకాలోని పెదప్రోలు గ్రామస్థుడు, మహాకవి కాసుల పురుషోత్తమకవి ఈ దేవునిపై ఆంధ్రనాయక శతకము అనే ప్రసిద్ధ గ్రంధాన్ని రాశాడు. సుప్రసిద్ధ గాయక శిఖామణి కీ॥శే॥ పారుపల్లి రామకృష్ణయ్య, ప్రసిద్ధ సినిమా నటకులు కీ॥శే॥ శ్రీయుతులు పారుపల్లి సుబ్బారావు, సత్యనారాయణలు యీ శ్రీకాకుళము వాస్తవ్యులే.

ఆంధ్రవిష్ణు దేవాలయ గోపురం శశిబిందు మహారాజు నిర్మించినట్లు క్షేత్రమహత్యం చెబుతోంది. తరువాత శిధిలమైన ఈ దేవాలయాన్ని పల్లవ రాజులు పున:ప్రతిష్ఠించారు. తరువాత ఇపుడు ఉన్న ఆలయగోపురం చోళరాజైన అనంత దండపాలునిచే నిర్మించబడింది. ఈ ఆలయంలోని ఆంధ్రవిష్ణువు విగ్రహాన్ని శాలివాహన శకము 1205లో శ్రీమొరమళ్ల అనంత భోగయ్యగారు చేయించారు.

విజయనగర మహారాజైన శ్రీకృష్ణ దేవరాయలు పూర్వదిగ్విజయ యాత్రకు విజయవాటిక నుండి, కృష్ణాతీరాన్ని అతి పురాతనమైన శ్రీకాకుళం లోని శ్రీకాకుళేశ్వరుని సన్నిధికి క్రీ.శ. 1519 సంవత్సరంలో వచ్చాడు. శ్రీకాకుళంలో విడిది చేసిన శ్రీకృష్ణదేవరాయల వారికి కలలో కనిపించి ఆంధ్రవిష్ణువు తెలుగులో కావ్యం రచించమని కోరుతూ

***"తెనుగదేలయన్న దేశంబు తెలుగేను***
***తెలుగువల్లభుండ, తెలుగొకండ***
***ఎల్ల నృపులు గొల్వ నెఱుగవే బాసాడి***
***దేశ భాషలందు తెలుగులెస్స"***

అని తాను అలా కోరడానికి కారణంగా చెప్పాడు. తెలుగొకండ యనగా తెలుగు కండ చక్కెర వలె తీయని భాష అని అర్థం. దేవుని ఆనతిని శ్రీకృష్ణ దేవరాయులు "ఆముక్తమాల్యద" అనే మహా ప్రబంధాన్ని రచించాడు. శ్రీకృష్ణదేవరాయలు ఈ దేవుని నిత్య నైవేద్యములకు ఐదు గ్రామాలు ఇచ్చినట్లు ఇక్కడి శాసనంచెబుతోంది. ఈ దేవుని పేరిట 750 ఎకరాల ఇనాం భూమి ఉంది.

నిజాం పాలనలో తెలంగాణాలో ముమ్మరంగా ఆంధ్రోద్యమం జరిగిన రోజుల్లో ఆంధ్రమహాసభల్లో "ఇమ్మగా శ్రీకాకుళమ్ము మొదలీ వరకుంగల ఆంధ్ర పూర్వరాజ్యమ్ముల పేరు సెప్పిన హృదంతర మేలో చలించి" అంటూ తెలుగు తల్లిని యీ పద్యంతో కీర్తించి ఎదలుప్పొంగజేసుకునేవారు.

## కూచిపూడి



సంగీతానికి విజయనగరం, సాహిత్యానికి రాజ మహేంద్రవరం ప్రఖ్యాతిగాంచినట్లే, నాట్యకళకు కూచిపూడి ఆంధ్రదేశంలో ప్రసిద్ధి గాంచింది. ఇది ఒక కళాక్షేత్రం. ఒక పుణ్యస్థలం. ఒక చారిత్రక ప్రదేశం.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=930**

* * *